# అమరా నిర్జరా దేవా...

అ్రదే వద్దన్నాను నిన్ను.”

కాలేజీ అమ్మాయిలాగా—హెడ్ గుమాస్తా గారి భార్యలాగా వీథిగడపమీద బైఠాయించడం మా ఇంటా వంటా లేనిది నీ కెలా అలవాటయిందే అన్నారు వెంకటేశ్వర్లు గారు—వింటున్నావా? అయ్యా మా అమ్మ కడుపు బంగారంగానూ పెట్టెలోంచి బనీనూ లాల్చీ తీసియివ్వడంలో కూడా ఏకాగ్ర దృష్టి కావాలి కాబోలు నేం! అయినా చేతో చేసేపనికి చెవులవసరం ఏమిటే...

ఏపని చేస్తున్నా దానిమీద ధ్యానం ఉండడం అవసరం కనక ఇంక మొగుడు మాట్లాడుతున్నా సరే ఆ పనిలోనే సర్వేంద్రియాలనూ కేంద్రీకరించి ఉంచాలన్న మాట. నాకేం నచ్చలేదమ్మాయ్ నీ వ్యవహారం! అది సరే కానీ, నువ్వు మాయింటిదగ్గరుంటే వసపోసిన పిట్టలా వాగుతావు కదా, ఇక్కడికొచ్చేసరికి వర్షాకాలం కోకిలలా అయిపోతా వేమిటే? ఇది నేను చేసుకొన్న సుకృతమా! దుష్కృతమా అని ఆలోచిస్తున్నాను. నితంతుమా స్తే అంతుదొరకని బ్రహ్మ పదార్థంలా ఉన్న దిసుమీ! అదిబాగానేవుంది కానీ, ఈరోజు ఉదయం కాఫీ అమృతంలా ఉందంటే అంత కోపంవచ్చింది దేనికే మా అమ్మకోడలా!


ఈ బనీను దొరికిందన్నమాట, ఇంత పల్చటి లాల్చీకింద తొడగటానికి? ఏమన్నా అంటే నేమో ముక్కు మొహం ఏకం చేసుకొనేటంత అభిమానం వుంది అమ్మాయి గారికి! అమ్మాయిగారి అభిమానాన్ని చూసి గడుపుకుపోదామంటే, ఒక్కటి తెలీదాయిరి! త్రిశంకు స్వరాలు ప్రత్యక్షంగా కనిపించే రోజుల్లో, రామాయణ భారతాలు యధార్థాలేనేమో అని ఇంగ్లీషు చదువుకున్న తెలుగు నాగరికులు భావించే కాలంలో కూడా ప్రపంచంతో ఏవిధమైన సంబంధమూ లేని పల్లెటూరు నుంచి వచ్చిన పడుచుపిల్లవు గదా, ఊరుకున్న కొద్దీ ఏదో మంచిది మంచిదంటే మరదలు మరిదిగారి చెవులటుకు ఆడించబోయి, మడమతొక్కి పడగొట్టినట్టుంది నీ వ్యవహారం.

అందుకే నీకు శోభనంనాడు రాత్రి చెప్దామనుకున్నాను జరత్కారుడి కథ. పెళ్ళి వద్దు పేరంటం వద్దు మొర్రో అని కూర్చున్న ఆ మహాత్ముడికి పెళ్ళి చేశారు. ఎండను బడి తిరిగి తిరిగివచ్చి ఒక్కక్షణం ఆ అమ్మాయి తొడమీద తలవుంచి నిద్రపోతూంటే, సాయంకాలమైపోయిందట నిష్నాన సంధ్యావందనాలు దాటిపోతాయ— లేపేసి ఊరుకుంది. ఏంచేశాడాయన? తెలుసా... రెండాటలూ చూసివచ్చి పడు

ఉపశ్రీ

కుంటే 'ఎనిమిదయిపోతోంది. పరీక్షలు కూడాను. ఈ వేళ మీకు ఎనిమిదింటికే కాలేజీ డ్యూటీ అని నువ్వు లేపేస్తే అమర సుఖాన్ని అనుభవించే నిద్రలోంచి లేచి, కాలేజీకి పోయిన వాలాంటి నీ మొగుడు కాదు జరత్కారుడు. ఏమన్నాడు - నేను సంధ్య వార్చకుండా అస్తమించడానికి సూర్యుడికి ఎన్ని గుండెలుండాలి? పిచ్చి పిల్లా - నీ మొగుడి సత్తా తెలీక లేపినందుకు ఫలంగా, నీ దారిని నువ్వు పో. అయితే ఒక్క విషయం - ఆడదాని జన్మకు మాతృత్వం కంటె పరమార్థం లేదు. అంతకంటే ఆ హృదయానికి ఆనందగర్వ కారణము లేదు. ప్రస్తుతం నీకు నెలలు నిండుతున్నాయి ఉభయ వంశోద్ధారకుడైన కొడుకు పుడతాడని అంత కోపంతోనూ ఆశీర్వదించాడు అంతటి ఋషి. ఈ కీలకం ఎక్కడుందో కాని ఒసే - భార్యాబంధం ఉన్నదే... హమ్మ బాబోయ్ “బ్రహ్మముడే” అది.

అది సరే కానీ వెనకటి నెలా ఈ నెలా కూడా రావు హోటల్ నుంచి మూడేసి రోజులూ కాలేజీ రాలేనట్టుంది. నువ్వేమన్నా కొంప తీసి జరత్కారుడి పెళ్ళాం స్థితిలో ఉన్నావేమిటే... ఒసీ...—” ★



| | |
|---|---|
| వరుడు విజయవాడ కాపురస్థులు శ్రీ హనుమంతు వెంకటసుబ్బయ్య చౌదరిగారి కుమారుడు | వధువు : ఎనమలకుదురు కాపురస్థులు శ్రీ ముప్పవరపు సీతారామయ్యగారి సోదరుడు శ్రీ వెంకటనారాయణగారి కుమార్తె |
| చి॥ రామకృష్ణప్రసాద్. | చి॥ సౌ॥ స్వర్ణకుమారి. |

వీరి వివాహం ఇటీవల విజయవాడలో కమ్మ హాస్టలునందు జరిగినది.

# అమరా నిర్జరా దేవా...

"చేటీ భవన్నిఖిల ఖేటీ కదమ్బ వనవాటీషు నాకిపటలీ
కోటీర చారుతర కోటీమణీ కిరణ కోటీక రంజితపదా
పాటీరగంధి కుచశాటీ కవిత్వ పరిపాటీ మగాధిపసుతా
ఘోటీ కులా దధిక ధాటీ ముదారముఖ వీటీ రసేన తనుతాం"

విన్నావా ఓ విరిబోణీ మీ అమ్మమ్మ పోరింది. మీ అత్తయ్య కూడా బ్రతిమాలింది ఆఖరికి అమరకోశమైనా చదవ్వే అని అవ్వే నీకు వినిపిస్తేగా ఏమిటో నాకు మతిలేక కాని నే నెన్నిసార్లు చెప్పలేదూ! చూడు నిండా చూస్తే ఆ అమ్మాయికి తొమ్మిదేళ్ళు లేవు, పోనీ నువ్వు చెప్పినట్టే ఒప్పుకుందాం మొన్ననే కదా ఆ బుల్లికి తొమ్మిదో పుట్టినరోజు వెళ్ళింది. మరి ఎంత స్ఫుటంగా స్వచ్ఛంగా చదువుతోందో చూశావా? ఊరికే ఉబలాట పడిపోతున్నావు—మీ చెల్లిక నాలుగు ఇంగ్లీషు ముక్కలొచ్చేసరికి ఓయబ్బో నే నెరగనేమిటిలే దాని చదువెన్నాళ్ళో! హిందీ మొదలెట్టిందా ఓ పరీక్ష పాసయిందో లేదో ఇంక మహాపండితురాల్నని వదిలేసింది తెలిసీ తెలీని రోజుల్లో దాని చేత రుక్మిణీ కళ్యాణం కంఠతా పట్టించినందుకు ఇప్పుడిప్పుడు నువ్వుకూడా నాగరికతకి భంగమని బాధపడుతున్నావు ఔనా కాదా .. నిజం చెప్పు ఎంచక్కా ఈ పెసరట్టు ముక్క తింటూ చెప్పావుటే పోనీ ఆ సుభద్రమ్మగారి శకుంతలను దగ్గర కూచోపెట్టుకుని హాయిగా ఆ గుంటముండకి సంగీతం చెప్పి, నువ్వు కాస్త సంస్కృతం చదవకూడదుటే?

నా కంఠశోష కానీ, నేను చెపితే నీ తలకెక్కుతుందా! సుబ్బలక్ష్మి, సుందర సౌభాగ్యం, సుశీలా సుషమా వచ్చి చెప్పాలి కానీ నా మాట నువ్వు వింటావా? అదిసరే కానీ రామరామ .. హరి హరీ ఇదేమిటే ఈ గ్లాసులో పంచదార పానకం పోసిచ్చావేమిటే ఓహో నీకూ కొంచెం పెరుగుతూన్నట్టుంది, వరప్రసాద కుమారీదేవిగారి మన సత్యం నీకు గుర్తుందో లేదో.. మనదగ్గర ఆపప్పులుడకవు!


అదే వద్దన్నాను; ఇప్పుడెందుకు చెప్పు ఊరికే ఆ గాజులు సవరిస్తావు? అవి చూపిస్తేగాని నేను బంగారుగాజుల జత తీసుకురానని నేగా నీ మనసులోపలి మనసులో భావం? లక్షసార్లు చెప్పాను. నువ్వా విషయం మరిచిపోయిన మరునాడు కానీ నీకా సన్మానం జరగదని. ఒక్కవారం రోజులు గాజుల ఆలోచన విరమిస్తే, నీకు తొమ్మిదో రోజుకి అవి వచ్చితీరతాయి.

కొంపతీసేశావే నువ్వెక్కడకొచ్చి నాలుగునెలలూ అవలేగుటే అయిదోనెలలో వచ్చావు కాదూ తొమ్మిదోనెల దాటుతూ

"ఉషశ్రీ"

న్నట్టుందే. అయితే ఇంక నీబలం పెరుగుతుందనుకుంటాను. కానియ్యి, అయితే అమ్మాయీ బుల్లెమ్మాయీ చిన్నపాపాయీ. పసిపిల్లా. నీ బుల్లిబొజ్జలో గోపాలకృష్ణుడున్నాడా సత్యభామాదేవి ఉన్నదే మ రంగుకే ఏం మునిగిపోతుందో ఇలా ఉరకలేస్తూ వస్తోంది వోసి సిసింద్రీ భడవ. దాన్ని కొట్టి మీదికెళ్ళి ఓహో అన్నట్టు ఈ మధ్య దాని సన్మాన సూచకంగా అట్ల పంక్తి వేయిస్తూ చిమ్మిల్ని తొక్కించారన్నావు కదూ అయితే దాని అక్కని వెళ్ళమను. దానికీ జరిగిపోయినట్టుంది ఆ సన్మానం.

అయితే సరే కానీ అదెవరే అలా వెళ్ళిపోతుంది? ఓయమ్మో ఏంసిగ్గే సిసింద్రికి .. ఇలాంటి భడవలే ఇరవై వేల కొంపలు చక్కబెట్టి చక్కా వస్తారు అదిగో చూశావా . ఎందుకు చెప్పూ అది అలా ఊరికే పైట కండువా సరిజేసుకుంటూ వెనకలా వంగి వంగి చూసుకుంటుంది? పోల్లే నీకంత కోపమయితే సరేగానీ ఓసి నీకడుపులో బావిగాడు బంగారంగానూ కషాయంలా పోశావేమే కాఫీ. చాల్లేవే మీ చెల్లికంఖిణీకిచ్చి త్రాగిస్తానుండు" ★



'ఎందుకొచ్చిన లాయలాన ఇది! ఆ తాడు నరికేస్తే సరిపోదూ? లేకపోతే, మధ్యవున్న ఆ ముడి విప్పేస్తేనో...!"

# అమరా నిర్జరా దేవా...

"నమ్ర దిశ్వాలసీమంతినీ కుంతలస్నిగ్ధ
నీలాలకశ్రేణి శృంగారితే లోక..."

లక్షసార్లు చెప్పాను.

ఆమాటకొస్తే లక్షా తొంభై వేలసార్లు చెప్పాను.

అయినా నీ తలకెక్కటం లేదు.

అసలు నీబుర్రలో నామాట పడుతోందా అని.

గోడకి చెపితే ఎంతో నీకు చెప్పినా అంతే అనిపిస్తోంది!

ఇంకా అనిపిస్తుందేమిటీ—రూఢిగా కూడా అయితేనూ...

అనవసరంగా నాకు తెప్పించవద్దని నీకు మొదటి రాత్రి చెప్పాను. చెప్పానా? లేదా?

నేను పేరుకి భారద్వాజ గోత్రీకుడినే అయినా విశ్వామిత్ర దుర్వాసుల అనుచరుణ్ణి. ఏక్షణంలో మన ఆగ్రహం అంచులు దాటి పోతుందో మనకే తెలీదు.

సాయంకాలం ఆరు గంటల కవగా ఇంటికొచ్చాను కదా. ఇప్పటికా ఈ బత్తాయి రసం తేవడం. చూడూ ఈ గడియారం కేసి

"ఉపశ్రీ"

చూడు ఆరు గంటల ముప్పై నిమిషాలయింది కదా...ఏ మొగుడన్నా...ఇదిగో...అసలు మొగుడనేవాడెవడన్నా......వింటున్నావా......మెడలో మూడు ముళ్ళూ వేసిన మొగుడు, ఏవడైన ఇంత ఆలస్యం సహిస్తాడా?

పైగా ఏమన్నా అంటే నేమో చంటి పిల్లాణ్ణి చూస్తానంటే సరదాగా సుబ్బలక్ష్మమ్మగారి కోడలు గారింటిదగ్గరకు తీసికెళ్ళావనీ, అప్రక్కనే కదా మా అక్కయ్య వేలు విడిచిన మేనమామగారి పెద్ద కోడలి చెల్లెలి ఆడబడుచుగారుంటున్నారు కనక ఓ క్షణం అక్కడుండక పోతే బావుండదనీ వస్తూంటే దారిలో...హ్హా...నాకు తెలీదూ నేను మాట్లాడడం మొదలు పెట్టేసరికి నీకు పాలు పొంగుతూంటాయి; లేకపోతే పోపు మాడిపోతూంటుంది అన్నం వార్చాలొస్తుంది చంటిపిల్లాడు ఉలిక్కిపడి లేస్తాడు. లేకపోతే సుశీలమ్మ కరివేపాకు రెబ్బకోసము నూతిగోడ దగ్గరనుంచి అరుస్తున్నట్లు నీకు వినబడుతుంది.

ఇంతకీ నిన్ను అనవలసిన పనేముందిలే. వాడి తల్లికడుపు బంగారంగానూ. అబ్రహ్మదేవుడున్నాడే—వాడు చేశాడిదంతా. లేకపోతే ఆడదానికి ఆదిలో చనువిమ్మని ఎవడేడ్చాడే. కాస్తంత చనువిస్తే చాలు చంక ఎక్క....

ఇదిగో ఇలా ఒక్కమాట...అన్నం... చిమిడిపోతోందా...సరే కానియ్యి, కానీ మీ చెల్లి వంట నేర్చు చెప్పాలే. అరగున పలుకు పాలుంటేగా పైన ఉండ్రాళ్ళ పాకం వచ్చేటట్లు వండుతుంది సుమీ. ఆ కీలకం ఏమిటో కాస్త తెలుసుకుందాం అన్నట్లు మరిచిపోతానేమో చెప్పడం...ఈ మధ్య మీ మేనత్తగారి మేనకోడలి మొగుడు కనిపించి ఏం చేస్తున్నావోయ్ అంటే చెగోడీలు తింటూ భారతం చదువుతున్నానన్నాడు. నాకప్పుడు నవ్వొచ్చింది సుమీ. కాని మానాన్న ఎకరాలకి ఎకరాలు అమ్మేసి ఇడ్డెన్లు వండించుకు తింటూ ఓ పుష్కరం పాటు పురాణాలు చదువుతూ కూర్చోవడం గుర్తొచ్చి మౌనంగా అభినందించాను.

నిజానికి నేను చెపితే శంఖంలో పోసిన తీర్థం అవటం లేదు కానీ అక్షరజ్ఞానం కల వాడికి చదవడం కంటె పనేముంటె నిరుద్యోగము నిరుద్యోగం అని వీధుల వెంబడి దరిద్ర మొహాలతో కాళ్ళు అరగదీసి కోవటం కంటె రెండుపూటల భోజనం మానేసి అయినా సుబ్రహ్మణ్యంలా ఓ పుస్తకం కొనుక్కుని చదువుకునే జ్ఞానం ఈ తరంవాళ్ళకొస్తుందనే నమ్మకం నీకుందా...ఊరికే నీ యిష్టం వచ్చినట్లు అంటావు నాకు ఈ నౌకరీ రావప్పుడేం చదివానో అంటే...ఆమాటా నిజమేలే. నిన్ను కట్టుకున్నాక రాత్రిపూట పుస్తకం విప్పనిచ్చావా? ఊరికే గుసగుస లాడేవు. దేవుడు అనుగ్రహించి నువ్వు పురిటికి వెళ్లావు కనక మళ్ళీ నాలుగు పుస్తకాలు చదవగలిగాను.....లేచాడా......వాడూ. ...వెడుతున్నా...వాడు నీకొడుకు కాదేమిటే" ★



'మమత'
—చిత్రకారిణి: [శ్రీమతి శ్యామసుందరీ దేవి.]